# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.11.12.2018.**

**నకిలీ ప్లాస్టిక్ పులిగోర్లు, వివిద రకాల జంతువుల చర్మాలు కలిగిన గోర్లు విక్రయిస్తున్న నిందితుని అరెస్టు**

***అతని వద్ద నుండి సుమారు రూ.15 లక్షల విలువ కలిగిన నకిలీ పులిగోర్లు-1300, జంతువుల చర్మ కల్గిన పులిగోర్లు-370 స్వాధీనం***

విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై కమీషనరేట్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై విజయవాడ కమీషనర్స్ టాస్కఫోర్సు వారు గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధి, రాజగోపాలాచారి వీధిలోని శ్రీ విజయలక్ష్మీ డైమెండ్స్ షాపును నడుపుతూ నకిలీ పులిగోర్లు మరియు వివిద రకాల జంతు చర్మాలు కలిగిన గోర్లు అమ్ముతున్నట్లు టాస్కఫోర్సు పోలీసు వారికి రాబడిన పక్కాసమాచారం మేరకు ఏ.సి.పి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారు తన సిబ్బంది కలసి దాడిచేసి విక్రయిస్తున్న నిందితుడిని అధుపులోకి తీసుకుని అతని వద్దనుండి ***సుమారు రూ.15 లక్షల విలువ కలిగిన నకిలీ పులిగోర్లు-1300, జంతువుల చర్మ కల్గిన పులిగోర్లు-370 స్వాధీనం*** చేసుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే...గుంటూరు జిల్లా, చిలకలూరి పేటకు చెందిన మట్టా నరశింహారావు(38) అను అతను సుమారు 8 సంవత్సరాల క్రితం విజయవాడ వచ్చి సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని, నక్కలరోడ్డులో నివాసం ఉంటూ 2009 సంవత్సరంలో గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో రాజగోపాలాచారి వీధిలోని శ్రీ విజయలక్ష్మీ డైమెండ్స్ షాపును పెట్టి దానిలో జాతి రాళ్ళు, ముత్యాలు, పగడాలు, పూసల వ్యాపారం చేయుచూ నరశింహారావు తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ప్లాస్టిక్ నకిలీ పులిగోర్లు, జంతు చర్మాలు కలిగిన గోర్లు షాపుకు వచ్చే వారికి నిజమైన పులిగోర్లుగా చూపించి విక్రయిస్తూ అధిక లాభార్జన గడిస్తున్నాడు. కొంత మంది వ్యక్తుల మూఢ నమ్మకాలను ఆసరాగా తీసుకుని వారిని టార్గెట్ చేసుకుని వారికి ఈ నకిలీ పులిగోర్లు చూపించి ఇవి ధరిస్తే అదృష్టం కలుగుతుందని ధనవంతులు అవుతారని వారికి మాయమాటలు చెప్పి అధిక రేట్లకు వాటిని విక్రయిస్తున్నాడు.

ఈ క్రమంలో ది. 11.12.2018న విజయవాడ గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో రాజగోపాలాచారి వీధిలోని శ్రీ విజయలక్ష్మీ డైమెండ్స్ షాపులో నకిలీ పులిగోర్లు మరియు వివిద రకాల జంతు చర్మాలు కలిగిన గోర్లు అమ్ముతున్నట్లు విజయవాడ కమీషనర్స్ టాస్కఫోర్సు వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు షాపుపై దాడి చేసి అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి ***సుమారు రూ.15 లక్షల విలువ కలిగిన నకిలీ పులిగోర్లు-1300, జంతువుల చర్మ కల్గిన పులిగోర్లు-370 స్వాధీనం*** పరచుకుని, వాటిని పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు గారి సమక్షంలో టాస్కఫోర్సు ఏ.సి.పి గారు, డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గార్లు కలసి ప్లాస్టిక్ పులిగోర్లను, వివిద జంతు చర్మాలు కలిగిన గోర్లను పరిశీలించి వాటిని ఎలా తయారు చేసినది మరియు ఇవి ఏజంతువులకు సంబందిచినవి అనే విషయమై శాంపిల్స్ నిమిత్తం కొన్ని ల్యాబ్‌కు పంపడం జరిగింది. తదుపరి ల్యాబ్ రిపోర్టు వచ్చిన తరువాత, ఇవి ఏజంతువుకు చెందినవి, వీటిని ఎవరు సప్లై చేస్తున్నది అని లోతుగా దర్యాప్తు చేసి దీనిలో ఎవరి ప్రమేయం ఉన్నది అనేది క్షుణంగా పరిశీలించి నిందితులపై చర్య తీసుకోవడం జరిగుతుంది.

విజయవాడ నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనుల గురించి ఎవరికైనా సమాచారం ఉన్న యెడల పోలీస్ కంట్రోల్ రూమ్ నెం. 2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, “చేరువ” నేర నియంత్రణ అవగాహన రథం లేదా మీ దగ్గరలో ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనంలో విధులు నిర్వహిస్తు సిబ్బందికి గానీ లేదా టాస్కఫోర్స్ కార్యాలయం ల్యాండ్‌లైన్. 0866 2575235కు గాని సమాచారం అందిస్తే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియజేయడమైనది.

--xx--